సూర్య
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
బుధవారం,6 మార్చి 2024



# అమలాపురం శాంతిదూత కుడుపూడి

- గోదావరి జిల్లాల వైసిపి ఇంచార్జి మిథున్ రెడ్డి



**అమలాపురం, మేజర్ న్యూస్ :** అమలాపురంని కులఘర్షణల నుండి శాంతివనంగా తీర్చిదిద్దిన మాజీ ఎమ్మెల్యే కుడుపూడి చిట్టబ్బాయి శాంతిదూత అని భవిసత్తు తరాలు ఆయన్ని గుర్తు పెట్టుకుంటామని వైకాపా ఉభయ గోదావరి జిల్లాలు ఇంచార్జి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కొనియాడారు. మంగళవారం స్థానిక గడియారం స్తంభం సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కుడుపూడి చిట్టబ్బాయి కాంస్య విగ్రహాన్ని మిథున్ రెడ్డి అవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖామంత్రి పినిపే విశ్వరూప్ అధ్యక్షతన జరిగిన సభలో మిథున్ రెడ్డి మాట్లాడుతూ కుడుపూడి చిట్టబ్బాయి మంచి మనీషని, కులాల అమలాపురంని శాంతివనంగా చేసారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీ చింతా అనూరాధ, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్ కుమార్, చిర్ల జగ్గిరెడ్డి, రాపాక వరప్రసాద్, కొండేటి చిట్టిబాబు, విప్పర్తి వేణుగోపాల్, గొల్లపల్లి సూర్యారావు, చెల్లుబోయిన శ్రీనివాస్, హితకారిణీ సమాజ్ చైర్మన్ కాశి బాలమునికుమారి, పినిపే శ్రీకాంత్, సంసాని బులినాని, మట్టపర్తి నాగేంద్ర, రాష్ట్ర మహిళ కార్యదర్శి దేవరపల్లి గీత, గెద్దం సంపదరావు, గన్నవరపు శ్రీనివాస్, గోవ్వాల రాజేష్, కుడుపూడి దొమ్మేటి రాము, అల్లాడి వెంకట రమణ తదితరులున్నారు.

# ఎంపీ భరత్ కోసం ఆరు నియోజకవర్గ ప్రజలు చెప్పులతో రెడీగా ఉన్నారు...

- దోచుకోవడానికే భరత్ రామ్ రాజకీయాల్లోకి వచ్చాడు
- మాజీ ఎమ్మెల్సీగా తప్పులను ప్రశ్నించే హక్కు మాకుంది : ఆదిరెడ్డి
- భరత్ నీ తండ్రి నిన్ను సరిగ్గా దండిరచలేదనుకుంటా..?
- ఎన్నికల సమయంలోనే వాలంటీర్లు ఎందుకు గుర్తొచ్చారు
- నోరు అదుపులో పెట్టుకోకపోతే ఇకపై నీకు బెల్టు దండనే : అనుశ్రీ



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** నీతి మాలిన రాజకీయాలు చేస్తున్న రాజమండ్రి ఎంపీ భరత్ రామ్ కేవలం రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గానికి మాత్రమే పరిమితమవ్వగా తమ సమస్యలను గాలికి వదిలేశారని, తమ నియోజకవర్గానికి వస్తే చెప్పులతో సమాధానం చెప్పేందుకు రాజమండ్రి పార్లమెంట్ పరిధిలోని మిగిలిన నియోజకవర్గాల ప్రజలు ఎదురు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ (అనుశ్రీ) అన్నారు. సుబ్రహ్మణ్య మైదానంలో సోమవారం రాత్రి ఎంపీ భరత్ రామ్ నిర్వహించిన సభలో ఆదిరెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వారు ఖండిరచారు. తన తండ్రి వయస్సు ఉన్న ఆదిరెడ్డి అప్పారావును అవమానించే విధంగా చేసిన చేష్టలు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని ది. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అన్నారు. ప్రతి ఒక్కరూ ఎంపీ భరత్ రామ్ విధానాన్ని తప్పుబట్టారన్నారు. బహిరంగ సభలో చెప్పు చూపిస్తావా, నువ్వెంత ? నీ స్థాయి ఏమిటి? అని రాజమండ్రి మార్గాని భరత్ పై విరుసుకు పడ్డారు. ఎంపీ భరత్ రామ్ ఆవ భూములు కొనుగోలు విషయంలో అవినీతికి పాల్పడ్డాడని వారి పార్టీ ఎమ్మెల్యేనే బహిరంగంగా చెప్పాడన్నారు. వాలంటీర్ ను ప్రశ్నించడానికి తనకు అర్హత ఉందని అప్పారావు అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి అనుకూలంగా లేకపోతే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని చెపుతున్న ప్రచారంపై ఆ వాలంటీర్ ను వివరణ అడిగాననీ అప్పారావు చెప్పుకొచ్చారు. ఆ అమ్మాయి తాను అలా చెప్పడం లేదని ఫోన్ లో చెప్పుకొచ్చిందనీ అప్పారావు అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో టెన్షన్ లో పడి ఎంపీ భరత్ ఏమీ మాట్లాడుతున్నావో తెలుసుకుంటున్నారా అని అదిరెడ్డి అన్నారు. నీకు సంస్కారం వుందా అని భరత్ ను ప్రశ్నించారు.

తన కుమారుడు ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు సీటు రాదని ప్రచారం చేయించారని, అయితే అనూహ్యంగాచంద్రబాబునాయుడు, పవన్ కల్యాణ్ రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ సీటును ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు ప్రకటించంతో ఎంపీ భరత్ రామ్ గొంతులో పచ్చి వెలక్కాయ పడినట్టు ఉందన్నారు. ఎంపీగా గెలిసినతర్వాత ఎప్పుడ్కె నామిగిలిననియోజక వర్గాలకవెళ్ళావా, ఎందుకు వెళ్ళలేక పోయావుఅంటూ ధ్వజమెత్తారు. రాజమండ్రి సిటీలో ఎంపీ గా గత ఎన్నికలలో నీకు 28వేలు టీడీపి అభ్యర్థి కంటే తక్కువ ఓట్లు వచ్చాయి అనేది నీకుగుర్తుందా.. అని ఆదిరెడ్డి అప్పారావు ప్రశ్నించారు. అభివృద్ధికి పార్లమెటు నిధులేమైనా ఖర్చు చేసావా అన్నారు. నీ అభివృద్ధి ఏమిటో మెయిన్ రోడ్ చూస్తూనే తెలుస్తుందని, వ్యాపారులు అంతా వద్దంటే వేసిన సెంట్రల్ ల్కెటింగ్ ను ఇప్పుడు తీసేస్తాను అంటున్నావు.. మరి ఆ ఖర్చు దుర్వినియోగం కాదా అని ఆదిరెడ్డి అన్నారు. నీది ఫెయిల్యూర్ సినిమా అని, నువ్వు ఒక సినిమాలో నటిస్తే రెండో రోజే అగిపోయిందని అన్నారు. అలాగేసినిమా సెట్టింగులు లా రాజమండ్రిని మారుస్తున్నావు.. అంటూ విమర్శించారు. జనసేన రాజమండ్రి సిటీ ఇంచార్జ్ అత్తి సత్యనాయణ మాట్లాడుతూ, వాలంటీర్స్ కు మేము వ్యతిరేకం కాదన్నారు. వాలంటీర్ తో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడిన దానిలో తప్పేముందనీ అన్నారు. ఏడు నియోజక వర్గాలకు ఎంపీ వా, రాజమండ్రి సిటీ కా అని ప్రశ్నించారు.. బలుపుతో నీ తండ్రి వయస్సున్న ఆదిరెడ్డి అప్పారావు ను సభలో చెప్పు చూపించి కొడతానని బెదిరిస్తావా.. రౌడీయిజం చేస్తున్నావా అంటూ అత్తి ధ్వజమెత్తారు. ఇలాగే రౌడీ గా వ్యవహరిస్తే బెల్ట్ దెబ్బలు పడతాయంటూ తనబెల్టు చూపించారు. ఎంపీ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని, ఎంపీ భరత్ కార్పొరేటరా ఎంపీయో ప్రజలకు తెలియడం లేదన్నారు. ఎంపీ వాలంటీర్లను సొంత చెల్లెలుగా చుసుకుంటారట, మరి మీ సీఎం గారే సొంత చెల్లులను తరిమేస్తే ఎందుకు మాట్లాడవు అంటూ విమర్శించారు. నువ్వు చెల్లులుగా వాలాంటీలను చూసుకుంటానంటే సంతోషమే కానీ, మీకు వచ్చిన ఆదాయం కూడా వారికి పంచండి అంటూ సవాల్ విసిరారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని, చేసిన అభివృద్ధి పై శ్వేతపత్రం ప్రకటించాలని ఎంపీ భరత్ ను అత్తి డిమాండ్ చేశారు. మీడియా టీడీపీ నగర కమిటీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, నగర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి ద్వారా పార్వతి సుందరి, రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, కార్యనిర్వాహక కార్యదర్శి మీసాల నాగమణి, నగర మహిళ కమిటీ అధ్యక్షురాలు కోసూరి చండీప్రియ, మాజీ కార్పొరేటర్లు కడలి రామకృష్ణ, తంగెళ్ళ బాబి, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్నరాజు, టీడీపీ నాయకులు సలాది ఆనంద్, జనసేన పార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ వైవిడిప్రసాద్,ఉపాధ్యక్షులుగుత్తుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పైడ్రాజు, సిటీ కార్యదర్శి విన్నా వాసు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి నుండి వైసీపీ విజయానికి కృషి చేయాలి

- కాకినాడ ఎంపీ వంగా గీత



**గొల్లప్రోలు, మేజర్ న్యూస్ :** రాబోయే ఎన్నికలలో వైసీపీ విజయానికి నాయకులు కార్యకర్తలు, అభిమానులు బూత్ స్థాయి నుండి ప్రణాళిక రూపొందించి కృషి చేయాలని కాకినాడ పార్లమెంటు సభ్యురాలు, పిఠాపురం వైసిపి పార్టీ ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథం కోరారు. గొల్లప్రోలు మెయిన్ రోడ్డు సత్య కృష్ణ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమావేశానికి ఎంపీ గీత అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా కాకినాడ పార్లమెంటు సమన్వయకర్త, ఎంపీ అభ్యర్థి చలమంశెట్టి సునీల్ విచ్చేశారు. ఈ కన్వీనర్ల సమావేశంలో కాకినాడ ఎంపీ వంగా గీత మాట్లాడుతూ పార్టీ విజయానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని, నియోజకవర్గ అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ మేరకు అభివృద్ధి నియోజకవర్గంగా తీర్చిదిద్దే బాధ్యత ఆమెపై నమ్మకం ఉంచాలని అన్నారు. వైసీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమకార్యక్రమాలను ప్రతి ఒక్కరికి వివరించే బాధ్యత బూత్ కన్వీనర్లది అన్నారు. ఎంపీ అభ్యర్థి సునీల్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. 45 రోజులు పాటు ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్త సైనికుల కష్టపడి పని చేస్తే పార్టీ విజయం వైసీపీ దే అన్నారు. అంతకుముందు గ్రామీణ ప్రాంతాల వైసీపీ నాయకులు మాట్లాడుతూ పార్టీ విజయానికి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కలిసి పని చేస్తామన్నారు. ఐ ప్యాక్ బృందం నియోజకవర్గ ఇంచార్జ్ సందీప్ మాట్లాడుతూ బూత్ కమిటీ సభ్యులు, కన్వీనర్లు తమ పరిధిలో ప్రతి ఇంటింటికి వెళ్లి పేదలకు అర్హులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు సక్రమంగా చేరుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుని పార్టీ విజయానికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మొగలి విమలా బాబ్జి, వైయస్సార్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుడు మొగలి అయ్యారావు, గొల్లప్రోలు విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షులు జ్యోతుల బీముడు, మండల వైసీపీ అధ్యక్షుడు పరిగెల రామన్న దొర, మాజీ జెడ్పిటిసి జవ్వాదుల కృష్ణ మాధవరావు, పిఠాపురంమున్సిపల్ చైర్మన్ గండేపల్లిబాబి,గొల్లప్రోలుమున్సిపల్‌చైర్మన్‌గండేటి మంగతాయారు, కార్యకర్తలు,నాయకులుకార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎన్నికల ఖర్చుల అంచనాపై వివిధ ఏజెన్సీస్‌తో సమావేశం

- అభ్యర్థులు చేసే ఎన్నికల ఖర్చుల నిమిత్తం వివరాలూ సేకరిస్తున్నాం - జేసి తేజ్ భరత్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలలో అసెంబ్లీకి, పార్లమెంటు తరపున వివిధ రాజకీయ పార్టీలు తరపున నిలబడే అభ్యర్థులు చేసే ఖర్చులకు చెందిన ధరలు వివరాలు పై సంభందిత ఏజెన్సీలు యూనియన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందనీ జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా కోనుగోలు కమిటి చైర్మన్ ఎన్. తేజ్ భరత్ తెలియజేశారు. మంగళవారం సాయంత్రం కలక్టరేట్ సమావేశ మందిరంలో హెూటల్ మేనేజ్మెంట్, లాడ్జిలు, ప్రింటర్స్, ఫ్లెక్సీ, ఫోటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్, సిటీ కేబుల్ నెట్ వర్క్, రవాణా ప్రతినిధులు, తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా తేజ్ భరత్ మాట్లాడుతూ, ఎన్నికలను అత్యంత పారదర్శకంగా నిర్వహించే క్రమంలో ఆయా అభ్యర్థులు చేసే ఖర్చులకు చెందిన సమగ్ర సమాచారం తెలుసుకునేందుకు , వాటికి వారూ చేసే ఖర్చుల వివరాలు ఆడిటింగ్ చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోనే వివిధ రకాల ఖర్చుల నిమిత్తం వారు నిర్ధారించిన ధరలను ఆయా అభ్యర్థుల ఖాతాలకు జమ చెయ్యడం జరుగుతుందని అన్నారు. శాసన సభ్యులు ?.40 లక్షలు , ఎంపీ ?..95 లక్షలు వరకు మాత్రమే ఖర్చు చేయడానికి అవకాశం ఉందని అన్నారు. ఆ మేరకు అభ్యర్థుల ఖర్చులను తనిఖీ చేసే బృందాలు వాటినీ ఆడిటింగ్ చేయడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే హెూటల్ మేనేజ్మెంట్, లాడ్జిలు, ప్రింటర్స్, ఫ్లెక్సీ, ఫోటో గ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్, సిటీ కేబుల్ నెట్ వర్క్, రవాణా వ్యవస్థ ద్వారా ధరలను పేర్కొనడం జరిగిందని, వాటినీ జిల్లా పరిధి లో యూనియన్స్ ద్వారా ధరలను నిర్ధారణ చేసుకోవడం జరుగుతోందని అన్నారు. వివిధ ప్రచారాలు నిర్వహించే క్రమంలో తప్పని సరిగా ముద్రించే కరపత్రాలు సంఖ్య , గోడ ప్రతుల సంఖ్య, ప్రింటింగ్ కోరిన వారీ వివరాలు, ప్రింటర్ వివరాలు తప్పని సరి అన్నారు. అనధికారికంగా ప్రచురణ, ప్రసారం చేయడం ఉల్లంఘన కింద పరిగణిస్తారని తేజ్ భరత్ పేర్కొన్నారు. కేబుల్ టీవీ లలో ప్రసారం అయ్యే స్క్రోలింగ్, ప్రకటన లు సమాచారం తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. సభలు సమావేశాలు నిర్వహించే క్రమంలో ఖర్చులను అంచనా వేసి అభ్యర్థుల ఎన్నికల ఖర్చుగా చూపడం జరుగుతుందనీ అన్నారు.

## గిరిజన చిరు వ్యాపారులకు సాపిడ్ సంస్థ ఆర్థిక సహకారం




**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు కేంద్రంగా పనిచేస్తున్న సాపిడ్ స్వచ్ఛంద సంస్థ గిరిజన చిరు వ్యాపారులు తమ వ్యాపారం వృద్ధి చేసుకోవాలని, తద్వారా మహిళలు ఆర్థిక సావలంబన చేకూరాలని భావించి సంస్థ ఆధ్వర్యంలో 10 మంది మహిళలను గుర్తించి ఒక్కొక్కరికి రూ.15 వేలు చొప్పున మొదటి విడతగా ఆర్థిక సహాయం అందించారు. ఇలానే మరింతమందికి సహాయం చేస్తామని సంస్థ కోఆర్డినేటర్ ఎస్.కె. అహ్మద్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు.

## మహా శివలింగానికి వెండి తొడుగు బహుకరించిన చందన నాగేశ్వర్....



**రాజమహేంద్రవరం రూరల్,మేజర్‌న్యూస్ :** రెండో ఉజ్జయినిగా ప్రసిద్ధికెక్కిన రాజమహేంద్రవరం మహాకాళేశ్వరుడి ఆలయం.అక్కడ నిత్యం..'నాగేంద్రహారాయ త్రిలోచనాయ.. భస్మాంగరాయ మహేశ్వ రాయ.. నిత్యాయ శుద్ధాయ దిగంబరాయ.. తస్మైన్త కారాయ నమశ్శి వాయ!' అంటూ వేద మంత్రాలు వినసొంపుగా వినిపిస్తుంటాయి. మహాకాళేశ్వరుడికి నిర్వహించే భస్మాభిషేకం భక్తులను ఆధ్యాత్మిక ఆనంద ఝరిలో ఓలలాడిస్తుంది. దక్షిణ భారతదేశంలోనే తొలి మహాకాళేశ్వరాలయం గోదావరి చెంత కొలువుదీరింది. శ్రీమహా కాలేశ్వరఆలయంలోమహా శివలింగానికి సుమారు 15 లక్షలతో 20 కేజీలతో వెండి తొడుగు బహుకరించిన రాష్ట్ర పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ వారి తండ్రి మాజీ ఎమ్మెల్యే చందన రమేష్ ఈ వెండి తొడుగుపట్ట పగలువెంకట్రావు, చైర్మన్, రోటరీ చారిటబుల్ ట్రస్ట్,మహాకాళేశ్వ రాలయం, ఆలయ ప్రధాన అర్చకులు ఆదిత్య కుమార్ శర్మఆధ్వర్యంలో బహుకరించడం జరిగింది.ఈసందర్భంగా చందననాగేశ్వర్ మాట్లాడుతూ ఓవైపు వేదంలాఘోషించేగోదావరి.. మరోవైపుఅమరధామంలా భాసిల్లే రాజమహేంద్రి..ఇంకోవైపు మహాకాళేశ్వరుడి దర్శనభాగ్యంభక్తులకు అనిర్వచనీయమైన అనుభూతిని పంచుతాయిఅని.మధ్యప్రదేశ్‌లోనిఉజ్జయినిలో మాత్రమే నిర్వహించే భస్మాభిషేకాన్ని చూసే యోగం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలోనూ వీక్షించే అవకాశం భక్తులకు దక్కుతోంది.దక్షిణభారతదేశంలోనేతొలి మహాకాళేశ్వరాలయం గోదావరి చెంత కొలువుదీరింది. ఈఆలయందక్షిణాదిరాష్ట్రాల నుంచిరాజమహేంద్రవరం వచ్చే భక్తులను భక్తిపారవశ్యంతో కట్టిపడేస్తోంది. రెండో ఉజ్జయినిగా ప్రసిద్ధికెక్కిన రాజమహేంద్రవరం మహాకాళేశ్వరుడి ఆలయానికి 15లక్షలతో 20 కేజీల వెండి తొడుగు బహుకరించటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.

## మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న దవులూరి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ది చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ని పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు శ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ సిహెచ్.రామ మోహనరావు పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, పలువురు కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది కె.వి.డి.ప్రసాద్, వరహాలు, క్రాంతివీర్, లోవ, శివ తదితరులు ఉన్నారు.

# సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు చేరుకున్న కేంద్ర పోలీసు బలగాలు





- ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకోవాలి
- కేంద్ర పోలీసు దళాలు, జిల్లా పోలీసులు సమన్వయంతో పని చేయాలి- జిల్లా ఎస్పీ



**అమలాపురం,సూర్య ప్రతినిధి :** రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు కేంద్ర పోలీసు బలగాలు చేరుకున్నాయి. ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు దళాలు, జిల్లా పోలీసులు సమన్వయంగా పని చేయాలని జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్ పేర్కొన్నారు. కేంద్ర పోలీసు దళాలు జిల్లాకు వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలోనీ కొత్తపేట పోలీసు సబ్ డివిజన్ పరిధిలలోని సమస్యాతకంగా పోలింగ్ స్టేషన్‌లు, సమస్యత్మగా గ్రామాలలో స్థానిక పోలీసులు కేంద్ర బలగాలు సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు.

ఈ సందర్భంగాజిల్లా ఎస్పీస్పందిస్తూ జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితులు, అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలు తదితర అంశాలపై పోలీసు బలగాలు అవగాహన కలిగి ఉండాలని తెలియజేసారు. ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అధికారులు, సిబ్బంది అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఒక టీం లాగా సమన్వయం చేసుకొని ఎన్నికలు విధులు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించు కునేందుకు, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాల్లో మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# ప్రజల సంక్షేమం, అభ్యున్నతే లక్ష్యం





**అమలాపురం,సూర్యప్రతినిధి :** పరిపాలన వికేంద్రీకరణకు గ్రామ స్వరాజ్య స్థాపనకురైతాంగసంక్షేమమే పరమావధిగా రైతుల అభ్యున్నతికి, మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్లు కొరకు భవనాలు అందుబాటులో తేవడం జరుగుతుందని పార్లమెంట్ సభ్యులు, ప్యానల్ స్పీకర్ ఫ్లోర్ లీడర్ లోక్‌సభ పెద్దిరెడ్డి వెంకట మిధున్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రూరల్ పరిధిలోని పేరూరు గ్రామంలో పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో నరేగా వ్యవసాయ వైద్య ఆరోగ్యశాఖ నిధులైన రూ.88.34 లక్షల అంచనాలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని రైతు భరోసా కేంద్రాన్ని వైయస్సార్ హెల్త్ క్లీన్ కు భవనాలను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన వికేంద్రీకరణకు పెద్దపీట వేసి జిల్లాల విభజన ప్రజల ముంగిటే పరిపాలనందించే దిశగా గ్రామ సచివాలయ వ్యవస్థ ప్రతి 2000 గ్రామ జనాభా కు అందు బాటులో తెచ్చి సుపరిపాలన అందించే దిశగా ముందడుగు వేసింది అన్నారు. ఈ సేవలు నిర్వహణ కొరకు భవనాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. రైతు సంక్షేమ అభ్యున్నతిని కాంక్షించి రైతుకు విత్తనం నుండి పండించిన ఉత్పత్తులు విక్రయం వరకు చేదోడువాదోడుగా ఉండేందుకు రైతు భరోసా కేంద్రాల భవనాలను అందుబాటులో తెస్తున్నామన్నారు. ఆరోగ్యకర సమాజ స్థాపన దిశగా ప్రజల ముంగిటే వైద్య సేవలు అందించే దిశగా వైఎస్సార్ హెల్త్ క్లినిక్లు నెలకొల్పి ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని చేరువ చేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ భవనాలను అందుబాటులో తేవడం జరుగుతోందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివక్షతకు తావు లేకుండా అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన వెల్లడించారు. గ్రామ సచివాలయ వాలంటీర్లు వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సుపరిపాలన చేరు అవుతోందన్నారు.

ఈ యొక్క మూడు భవనాలను నిర్మించేందుకు స్థలాన్ని ఉచితంగా అందించిన ఎంపీపీ భాగ్యలక్ష్మి పార్లమెంట్ సభ్యులు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ప్రభుత్వ విప్ కొత్తపేట శాసనసభ్యులు జగ్గిరెడ్డి,శాసనమండలి సభ్యులు కుడుపూడి సూర్యనారా యణరావు, బొమ్మి ఇజ్రాయిల్, రాజోలు రాపాక ప్రసాదరావు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ డి.డోలామణి రుద్ర, ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి, జడ్పిటిసి పందిరి శ్రీహరి రామ్ గోపాల్, పురపాలక సంఘ చైర్పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, వర్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, స్థానిక ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

## ఏరువాక కో-ఆర్డినేటర్‌గా శాస్త్రవేత్త డా.సి.వి.సీతారామశర్మ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఏరవాక కేంద్రం నందు ఇన్‌చార్జి కో-ఆర్డినేటర్‌గా డా.సి.వి.సీతా రామశర్మ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈయన ఇప్పటివరకు ఏరువాక కేంద్రంలో సీనియర్ సైంటిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఇక్కడ ఏరువాక కో-ఆర్డినేటర్‌గా విదులు నిర్వహించిన డా.సిహెచ్. నరసింహ రావు రాజమహేంద్రవరం కేంద్రా నికి బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా డా.సి.వి.సీతా రామశర్మను ఏరువాక కేంద్రం సైంటిస్ట్‌లు, సిబ్బంది, మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించినవారిలో ఉన్నారు.

## ఛలో విజయవాడ ఆందోళనకు హామాలీ కార్మికులు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఏపీ బేవరేజ్ హమాలీ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పెరిగిన రేట్లకనుగుణంగా దిగుమతి కూలి రేట్లు పెంచాలని పిఎఫ్, ఈఎస్ఐ, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చేపట్టిన చలో విజయవాడ ఆందోళనకు సామర్లకోట ఐఎంఎల్ డిపో నుండి హామాలీ కార్మికులు తరలి వెళ్లారు. సామర్లకోట, అమలాపురం డిపోలకు చెందిన హామాలి కార్మికులు ఈరోజు ఉదయం పాస్ పాసింజర్ ఎక్స్‌ప్రెస్ లో విజయవాడకు తరలి వెళ్లారు. విజయవాడ ఎండి కార్యాలయం వద్ద హమాలీ కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం ధర్నా ఆందోళన చేపట్టారు. సామర్లకోట నుండి తరలి వెళ్లిన వారిలో డిపో యూనియన్ నాయకులు బి.ఆదినారాయణ, వి.గోవిందు, యు.సతీష్, కె.దుర్గాప్రసాద్, ఎం.వీరబాబు, బి.రామారావు, తదితర కార్మికులు ఉన్నారు.



# స్వచ్ఛత మనందరి బాధ్యత

- గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం కొరకు మెరుగైన పారిశుధ్య నిర్వహణ చర్యలు
- ప్రజారోగ్య పరిరక్షణకు స్వచ్ఛత మన అందరీ బాధ్యత
- గత నెల 15 రోజులుగా రూరల్ నియోజకవర్గంలోని గ్రామ వార్డుల్లో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహణ.
- మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ దిశగా మంత్రి వేణుగోపాలకృష్ణ అధికారులకు దిశా నిర్దేశం
- మంత్రి వేణుగోపాలకృష్ణ



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** నగరాలను, గ్రామాలను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తూ జగనన్న స్వచ్ఛ సంకల్పానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజలు సహకరించాలని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్వచ్ఛత మనందరి బాధ్యత కార్యక్రమంలో భాగంగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గం రాజవోలు గ్రామంలో మంత్రి వేణుగోపాలకృష్ణ స్థానిక నాయకులు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు,నగరాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న స్వచ్ఛ సంకల్పానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తున్నారన్నారు. గ్రామాల్లోని వీధుల్లో చెత్త కుప్పలు క్లీన్ చేయడం, ఇళ్ల మధ్య నీటి గుంతలు కనిపించకుండా పరిశుభ్రం చేయడం, రోడ్లపై చెత్త, మురుగు నీరు ఎక్కడా నిల్వ ఉండకు ఒడా వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనులను పర్యవేక్షించి మెరుగైన శానిటేషన్‌పై అధికారులు దృష్టి సారిం చాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లోని వీధుల్లో చెత్త కుప్పలు క్లీన్ చేయడం, ఇళ్ల మధ్య నీటి గుంతలు కనిపించకుండా పరిశుభ్రం చేయడం,రోడ్లపై చెత్త, మురుగు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా వీధులన్నీ పరిశుభ్రంగా ఉంచే విధంగా పురపాలక సంఘ అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రజలు వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు అతి ముఖ్యమైన అంశం పరిసరాల పరిశు భ్రత, మెరుగైన పారిశుద్ధ్య పనులు నిర్వహణ ఎంతో అవసరం అని అన్నారు. ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ఆయా గ్రామపంచాయతీలో పురపాలక సంఘ శానిటేషన్ సిబ్బంది మాత్రమే చెత్తను అందించడం వలన కాలుష్య కాలుష్యరహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోగలమన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకా రాన్ని అందించాలని కోరారు. డ్రైనేజీ మురుగు నీరుపారుదల, పారిశు ద్ధ సమస్య పరిష్కారం దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్వచ్ఛత మన బాధ్యత కార్యక్రమంలో అధికారులు స్థానిక నాయకులు నియోజకవర్గ నాయకులు ఎంతో బాధ్యతగా స్ఫూర్తిదాయకంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. జగనన్న సంకల్పానికి మేము సైతం అనే విధంగా రాష్ట్రానికి ఆదర్శంగా రూరల్ నియోజకవర్గంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అందరీ భాగస్వామ్యంతో స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వ హిస్తున్నా మన్నారు. గ్రామాల్లో ఎక్కడ పారిశుద్ధ్య లోపం కనపడకుండా ప్రజా ఆరోగ్య పరిరక్షణకు మెరుగైన శానిటేషన్ దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఎంపీడీవో డి శ్రీనివాసరావు, ఏ ఈ సంపత్ కుమార్ , మాజీ ఎంపీపీ నక్కా రాజబాబు, మాజీ ఎంపీటీసీ నక్కా శ్యాంబాబు, సొసైటీ చైర్మన్ గిరిజాల రామకృష్ణ, స్థానిక నాయకులు వెయ్యల రాజేష్, నక్కా రాజేం ద్ర, బూసి కృష్ణ, జుత్తుక వసంతు, సింహాద్రి రామలక్ష్మి పేట రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులను చట్టబద్ధతతో నిర్వర్తించాలి ..

- ఎన్నికల విధులను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశాం..
- త్వరలో నోటిఫికేషన్ విడుదల కానున్న దృష్ట్యా కార్యచరణ సిద్ధం చేసుకొవాలి ..
- జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కలెక్టరేట్ వివిధ విభాగాల అధికారులు, సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో బాధ్యతలను కేటాయించడం జరిగిందని, వాటిని పూర్తి నిబద్ధత కలిగి నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం ఎన్నికల విధులు, బాధ్యతలు పై కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ , జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులుతో కలిసి కలక్టరేట్ అధికారులు, సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికలలో నిర్వహించే విధులను చట్టబద్ధతతో కూడి సమయ పాలన ఖచ్చితంగా పాటించాలి అని పేర్కొన్నారు. ఇప్పటికే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బాధ్యతలను కేటాయించడం జరిగిందన్నారు. మీకు అప్పంగించిన అంశాలకు సంబంధించిన ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, ఉత్తర్వుల మేరకు చేపడుతున్న కార్యకలాపాలు సమర్ధవంతంగా చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఎప్పటికప్పుడు ఎలక్షన్స్ సెల్‌తో సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవాలనీ ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి సమన్వయ కర్త గా కీలకమైన బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆరోజు వొచ్చిన టపాల్స్ ఆరోజే పరిష్కారం చెయ్యడం గానీ, జవాబు ఇవ్వడం, వివిధ విభాగాల కు, కార్యాలయాలకు ఎండార్స్ చేయాలన్నారు. రోజూ వారీ కార్యాలయ విధుల్లో నిబద్ధత కలిగి ఉండని సందర్భం లో వివరణ కోరడం జరుగుతోందనీ అన్నారు. అయితే ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం చేస్తే, పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంద న్నారు. అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఎన్నికల విధులను సక్రమంగా చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందజేయ్యాడం జరుగుతుందనీ అన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన తదుపరి ఆయా పనులను ఎటువంటి జాప్యంకు తావులేకు ఒడా చేపట్టడం జరగాలని, అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ , జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, ఏ వో - బివిఎస్. రామారావు, కలక్టరేట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడమే జగనన్న కల

- ఎమ్మెల్యే కన్నబాబు
- సర్పవరం డీజీపీ ఫంక్షన్ హాల్‌లో రిజిస్ట్రేషన్ ఇండ్ల పట్టాల పంపిణీ



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** ప్రతి పేదవాడి సొంతింటి కల జగనన్నతోటే సాధ్యమని నిరూపణ అయిందని, పార్టీలకు కులాలకు మతాలకు ప్రాంతాలకు అతీతంగా అర్హులైన పేదవారికి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ ఫలాలు అందించారని రూరల్ ఎమ్మెల్యే కన్నబాబు తెలిపారు. కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామం డీజీపీ ఫంక్షన్ హాల్‌లో గ్రామ సర్పంచ్ శీలం చిన్న అధ్యక్షతన ఉప సర్పంచ్ పుల్ల ప్రభాకర్‌రావు, పుల్ల చంద్రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పుల్ల చందు మరియు పుల్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అక్క చెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేసిన జగనన్న ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి కాకినాడ జిల్లా వైకాపా అధ్యక్షులు కురసాల కన్నబాబు పాల్గొని అర్హులైన పేదవారికి పట్టాలను అందజేశారు. ముందుగా ఎమ్మెల్యే కన్నబాబుకు పోలవరం కురిపించి గజమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుల్ల ధర్మరాజు, పుల్ల చక్రధర్, జోకా సత్యబాబు, గంటసాల సతీష్, వానపల్లి వీరబాబు, పుల్ల స్వాములు, వీరభద్రరావు, వాసన్ శెట్టి గోవిందు, గుత్తుల రవి, కొప్పిశెట్టి శివ, సారా రాజేష్, కేత సూర్యచంద్ర, గుత్తుల శ్రీను, డేవిడ్ విల్లింగ్టన్, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు పూసల అనిల్ మరియు అధికారులు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వాన్ని దించడానికి ప్రజలు సిద్ధం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఈ అయిదేళ్ళ వై.సి.పి పాలనలో దళితుల 27 సంక్షేమ పథకాలని తీసివేసిన జగన్ ప్రభుత్వాన్ని దించడానికి ప్రజలు సిద్ధం అంటున్నారని ముత్తా శశిధర్ పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో డివిజన్ అధ్యక్షుడు పచ్చిపాల కోడి శ్రీను ఆధ్వర్యంలో 6వ డివిజన్ రేచర్లపేట హనుమాన్ ఆలయం ప్రాంతంలో దళితుల సంక్షేమ పథకాలని తీసేసిన జగన్మోహన్ రెడ్డిపై యుద్ధానికి మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముత్తా శశిధర్ మాటా డుతూ ఈ అయిదేళ్ళ వై.సి.పి పాలనలో దళితుల 27 సంక్షేమ పథకాలని తీసివేసారనీ, అంటే సరాసరి ఒక్కో సంవత్సరానికీ అయిదేసి పథకాలని అటకెక్కించారన్నారు. శిశుపాలుడు వొంద తప్పులు చేసినదాన్నిబట్టి చూస్తే ఒక్క దళితుల విషయంలోనే 27 తప్పులు ఈ జగన్మోహన్ రెడ్డి చేసాడనీ మొత్తమన్నీ చూస్తే వొంద పూర్తి అయ్యాయనీ అందుకే ప్రజలు నీ అవినీతి అరాచక ప్రభుత్వంపై యుద్ధానికి సిద్ధం అంటున్నారన్నారు. మాట్లాడితే నా ఎస్.సి, నా ఎస్.టీ అని కపట ప్రేమని ఒలకబోసే నీకు ఈ దళిత ముద్దుబిడ్డలున్న రేచర్లపేట నుండీ మా హక్కులు కాలరాస్తూ, మా జీవితాలని నాశనం చేసావు జగన్మోహన్ రెడ్డి నీ ప్రభుత్వాన్ని దించడానికి సిద్ధం అంటున్నారని స్పష్టం చేసారు. ఒకనాడు ఎంతో అభిమానంగా పిఠాపురం మహరాజా ఇచ్చిన భూమిని కూడా కబ్జాలు చేస్తున్నారనీ, దళితులతో గృహప్రవేశాలు చేయించని ద్వారంపూడికి ఇవే అధికారానికి ఆఖరి రోజులన్నారు. ఈ 21 రోజులూ ప్రజలు, జనసైనికులు కలిసి ఈ జగన్మోహన్ రెడ్డి పాలనని అంతం చేయడానికి పోరాటం చేయాలన్నారు. రాబోయే జనసేన తెలుగుదేశం ఉమ్మడి ప్రజా ప్రభుత్వంలో మెరుగైన పాలన పొందుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిటీ సహాయ కార్యదర్శి కాంటా రవిశంకర్, చింతకాయల చిన్ని, బంగారు శ్రీను, పచ్చిపాల మధు, చిన్న అంజి, వరప్రసాద్, ప్రశాంత్, బద్రి, శ్యాం, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## చలమలశెట్టి సునీల్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ కరీం బాషా



**కాకినాడ, మేజర్ న్యూస్ :** చలమలశెట్టి సునీల్ క్యాంప్ ఆఫీసులో కాకినాడ రూరల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు కరీం బాషా సునీల్‌ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చంఅందించారు. ముస్లిం మత పెద్దలు సాంప్రదాయ ప్రకారం సునీల్ గెలుపు కోసం ప్రార్థన చేశారు. మీ గెలుపు కోసం మైనార్టీ సంఘం అంత ఏకమై మీ గెలుపు కోసం పాటుపడతామని చెప్పడం జరిగింది. సునీల్ మైనార్టీ కి సంబంధించిన ఏ సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని సునీల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంఘం నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల సర్వే పై సమీక్ష:



**అల్లవరం, మేజర్‌న్యూస్ :** స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని అందరు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ తో సూక్ష్మ , చిన్న , మధ్య తరహా పరిశ్రమల సర్వే పురోగతిని సమీక్షించడం జరిగింది. మండలంలో 3,775 షాప్స్ సర్వే చేయవల్సి ఉండగా ఇప్పటికీ కేవలం 246 చేయడంపై ఇంజనీరింగ్ అసిస్టెంట్స్‌ను ప్రశ్నించి కొన్ని సచివాలయాలలో సర్వే ప్రగతి తక్కువగా ఉందని, వెంటనే సర్వే వేగవంతం చేయాలని అదేవిధంగా మార్చి 6న మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించే త్రాగునీటి సరఫరా టాంక్‌ల శుభ్రపరిచే కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించడంజరిగింది. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణమోహన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ స్పందన, సంతోష్, శ్రీదేవి, దివ్య, నవీన, రోజా తదతరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిర్మూలించే బాధ్యత అందరిదీ

- ఐటీడీఏపీఓ సూరజ్ గనోరే



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతాలలో బాల్య వివాహాలు నిర్మూలించే బాధ్యత మన అందరిపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం సమావేశం హాలులో ఐసిడిఎస్ సిడిపిఓ లు, అంగన్వాడీ సూపర్వైజర్లు, 9,10 తరగతుల విద్యార్థులతో బాల్య వివాహాలు నిర్మూలనపై జరిగిన సమావేశానికి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా పివో సూరజ్ గనోరే మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో 18 సంవత్సరాలు నిండకుండానే ఎవరైనా పెళ్లిళ్లు చేస్తే అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలు నిండకుండా పెండ్లి చేసుకున్నవారు గర్భవతులు అయితే ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలు వస్తాయన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కడైనా 18 సంవత్సరాలు నిండకుండా మీ గ్రామాలలో పెండ్లి చేస్తే వెంటనే ఆయా మండలాల్లోని ఐసిడిఎస్ అధికారులకు, పోలీసులకు తెలియజేస్తే బాల్యవివాహాలు నిర్మూలించవచ్చన్నారు. పెళ్లికి అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు వయస్సు తప్పకుండా ఉండాలన్నారు. 18 సంవత్సరాలు నిండకుండా అమ్మాయిలకు పెళ్లి చేస్తే వారి తల్లిదండ్రులకు, పెళ్లిలో పాల్గొని సహకరించిన వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధిస్తారని ఆయన తెలిపారు. బాల్య వివాహాల చట్టం 2006 సంవత్సరంలో రావడం జరిగిందని ఆయన తెలిపారు. 18 ఏళ్ల లోపు బాలికను వివాహం చేసుకొని సంసారం చేస్తే అటువంటివారు శిక్షకు అర్హులు అవుతారని ఆయన తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో బాలికలు బడిబాట పడదాం, బాల్య వివాహాలకు ముగింపు పలుకుదాం అనే నినాదంతో అందరూ ముందుకు సాగాలన్నారు. ఇక్కడికి వచ్చిన బాలికలందరూ మీ తల్లులు ఏ వయసులో పెండ్లి చేసుకున్నది అడిగి తెలుసుకోవాలని పిల్లలను ఆయన కోరారు. అదేవిధంగా వారి సొంత ప్రాంతంలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నాయని తెలిస్తే వెంటనే 18 సంవత్సరాల నిండకుండా అమ్మాయిలకు బాల్య వివాహాలు చేయరాదని నిలదీయవచ్చని బాలికలను ఆయన కోరారు. ఈ సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్య లక్ష్మీ, డివిజనల్ డెవలప్ మెంట్ అధికారి కె. కోటేశ్వరరావు, ఏ డి ఎం అండ్ హెచ్ ఓ జి. ప్రకాశం, సిడిపివోలు సంధ్యారాణి, ప్రసన్నలక్ష్మి, లక్ష్మీ, సుధా, దేవమణి, ఐసిడిఎస్ సూపర్డెంట్ రామచంద్రమూర్తి, వెలుగు డిపిఎం అపర్ణ, అంగన్వాడీ సూపర్వైజర్లు, వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన, ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలి




**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఎన్నికల నిర్వహణ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన అవగాహన, ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. కృతికా శుక్లా రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.రానున్న లోక్ సభ, అసెంబ్లీ సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణ ప్రక్రియలో పాల్గొనే పోలింగ్ అధికారులు, సిబ్బంది, సర్వీస్ ఓటర్లుకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా, వృద్దులు, దివ్యాంగులకు హెూమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు కల్పన అంశంపై మంగళవారం కాకినాడ కలెక్టరేట్ విధాన గౌతమీ సమావేశ మందిరంలో ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, నోడల్ అధికారులు, వివిధ శాఖల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య హాజరై పోస్టల్ బ్యాలెట్ పోల్ మేనేజ్మెంట్, పోస్టల్ బ్యాలెట్ కు అర్హులైన అధికారులు, సిబ్బంది డేటా, ఫెసిలిటీ సెంటర్ నిర్వహణ, ఫారం-12, 12డి, బ్యాలెట్ పేపర్, సర్వీస్ ఓటర్లకు ఈ-పోస్టల్ బాలెట్ తదితర అంశాలపై ఎన్నికల కమీషన్ జారీ చేసిన విధివిధానాలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికాశుక్లా మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే అధికారులకు, సర్వీస్ ఓటర్లకు, ఎసెన్షియల్ సర్వీసెస్ అందించే సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని ఎన్నికల కమీషన్ కల్పిస్తోందని, కమీషన్ నిర్దేశించిన సూచనల కనుగుణంగా ఈ సదుపాయాన్ని రానున్న సాధారణ ఎన్నికల సందర్భంగా జిల్లాలో అర్హులైన సిబ్బంది అందరికీ కల్పించాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పోల్ మేనేజ్మెంట్ పై ఈఆర్వోలు సమగ్ర అవగాహన పెంపొందించుకుని ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పోలింగ్ సిబ్బందితో పాటు, ఎన్నికల కమీషన్ ద్వారా అథారిటీ లెటర్ పాస్ పొంది ఎన్నికల అంశాల కవరేజిలో పాల్గొనే మీడియా ప్రతినిధులు కూడా పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చునని ఆమె తెలిపారు.

అలాగే 85 సంవత్సరాల పైబడిన వృద్ధులకు, 40 శాతం అంగవైకల్యం కలిగిన దివ్యాంగులకు తమ ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు హెూమ్ ఓటింగ్ సదుపాయం, దాని విధివిధానాలపై కలెక్టర్ అధికారులకు వివరించారు. ఆయా నియోజకవర్గాల్లో సీనియర్ ఏఆర్ఓలను పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారిగా నియమించడం జరుగుతుందని, ఇందుకు అవసరమైన ఫెసిలిటీ సెంటర్స్ ఈఆర్ఓలు ఏర్పాటు చేయాలని తెలిపారు. నియోజకవర్గాల వారీగా ఎంతమందికి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వాలో ముందుగా జాబితాను సిద్ధం చేయాలని, తొలి విడత శిక్షణ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ల జారీచేసి, రెండవ విడత శిక్షణాకార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి.తిప్పేనాయక్, అదనపు ఎస్పీ జేవీస్పీ భాస్కరరావు, కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఇట్ల కిషోర్, జే.సీతారామరావు, డీఎం అండ్ హెచ్‌వో డా జే.నరసింహ నాయక్, జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం. శ్రీనివాసు, ఏపీఈపీడీసీఎల్ ఈఈ ప్రసాద్, కాకినాడ, పెద్దాపురం డీఎల్డీవోలు పి.నారాయణమూర్తి, కెఎస్ఎన్వీ ప్రసాద్ రాజు, ఇతర వివిధ శాఖల అధికారులు, ఏఈఆర్వోలు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధరలను, పన్నులను పెంచడం తప్ప జగన్ సాధించినది ఏమీ లేదు

- అడబాల సత్యన్నారాయణ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఈ అయిదేళ్ళ పాలనలో జగన్మోహన్ రెడ్డి ధరలను, పన్నులను అమాంతం పెంచడం తప్ప సాధించినది ఏమీలేదని జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షుడు అడబాల సత్యన్నారాయణ ఎద్దేవా చేశారు. మంగళవారం కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో సుంకర రామక్రిష్ణ ఆధ్వర్యంలో జగనన్న పాపాలు అనే కార్యక్రమం కొండయ్యపాలెం నూకాలమ్మ గుడి వద్ద జరిగింది.ఈ సందర్భంగా జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షుడు అడబాల సత్యన్నారాయణ మాట్లాడుతూ ఈ అయిదేళ్ళ పాలనలో జగన్మోహన్ రెడ్డి ధరలను, పన్నులను అమాంతం పెంచడం తప్ప సాధించినది ఏమీ లేదని విమర్శించారు. సామాన్య మధ్యతరగతి ప్రజలు చిన్న చిన్న ఉద్యోగస్తులు జీతాలు పెరగకపోయినా అధిక ధరల ప్రభావంతో అప్పులపాలు అయిపోతున్నామని గగ్గోలు పెడుతున్నారనీ, కొండనాలికకి మందు వేస్తే ఉన్ననాలిక ఊడిపోయిందన్నట్టు తయారయ్యిందని ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోఅని ఉస్సూరుమంటు న్నారన్నారు. తమ అసంతృప్తిని రాబోయే ఎన్నికలలో తెలియచేస్తామం టున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు అడబాల సత్యన్నారాయణ, సుంకర సుధీర్, నిమ్మకాయల చంద్రశేఖర్, దేవిశెట్టి రాజు, నగేష్, అగ్రహారపు సతీష్, వాశిరెడ్డి సత్యకుమార్, సుంకర సురేష్, బొజ్జరపు రమేష్, తాతారావు, బట్టు లీల, మరియా, సుజాత, దీప్తి తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ పాతూరి బుల్లి వెంకాయమ్మ సత్రం

**దేవాదాయ ధర్మాదాయశాఖ, వేలంగి గ్రామం, కరప మండలం, కాకినాడ జిల్లా**

**టెండరు ప్రకటన**

కాకినాడ జిల్లా, కరప మండలం, వేలంగి గ్రామంలో గల శ్రీ పాతూరి బుల్లి వెంకాయమ్మ సత్రం నందు ఈ క్రింది ఉదహరించిన వివిధ రకములు నిత్యావసర వస్తువులు సప్లయ్ చేయుటకు ది. 22-03-2024 తేది మధ్యాహ్నం 2.00 గంటల వరకు సీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. సీలు వేసిన టెండర్లు అదే రోజు సాయంత్రం 3.00 గంటలకు హాజరైన టెండరుదారుల మరియు శ్రీ తనిఖీదారు, దేవాదాయశాఖ కాకినాడ వారి సమక్షములో తెరవబడును.

| వ. నెం. | సరుకు వివరం | ధరావత్తు సొమ్ము | టెండరు షెడ్యూల్ | కాలపరిమితి |
|---|---|---|---|---|
| 1. | కిరాణా సామాగ్రి | రూ.4,000/- | 200/- | 1-4-2024 నుండి 31-03-2025 |
| 2. | కూరగాయలు | రూ.2,000/- | 200/- | ,, |
| 3. | పెరుగు | రూ.2,000/- | 200/- | ,, |

**ముఖ్య షరతులు**

1) టెండరు షెడ్యూల్ ది. 18-03-2024 నుండి ది. 20-03-2024 మధ్యాహ్నం గం.3.00 వరకు సత్రం కార్యాలయంలో విక్రయించబడును.

2) ఆసక్తి కలిగినవారు రూ.200/- లు చెల్లించి, టెండరు షెడ్యూల్ పొందవచ్చును. టెండరు దాఖలు చేయునపుడు టెండరు షెడ్యూల్‌లో తెలిపిన విధంగా ప్రథమ ధరావత్తు వేరు వేరుగా ఏదయినా జాతీయ బ్యాంకు నందు ది ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ పాతూరి బుల్లి వెంకాయమ్మ సత్రం, వేలంగి వారి పేరున డిడి తీసి టెండరు షెడ్యూల్‌కు జతపరచవలెను.

3) సీల్డ్ టెండరు ఫారంలు ది. 22-03-2024 మధ్యాహ్నం గం.2.00 లోపు కార్యాలయంలో ఉంచబడిన టెండరు బాక్సులో వేయవలెను. సాయంత్రం గం.3.00 కు హాజరైన టెండరుదారులు మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షములో తెరవబడును.

4) ఇతర విషయాలు ఆఫీస్ పనివేళల్లో తెలుసుకోవచ్చును.

తేది : 05-03-2024 ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కార్యనిర్వహణాధికారి

సూర్య
తూర్పుగోదావరి
బుధవారం
6 మార్చి 2024


## చింతూరు మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ విజయ సునీత




**చింతూరు, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ విజయ సునీత విస్తృత పర్యటన చేశారు. చింతూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి విద్యార్థులకు మన విశ్వం అనే పాఠాన్ని సులభతరంగా విద్యార్థులకు బోధించి పాఠాలు చెప్పారు. విద్యార్థులు కష్టపడి చదవాలని పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని అన్నారు. చింతూరు మండలంలోని ఏపీస్వాన్ తులసిపాక, జెడ్పిహెచ్ఎస్, చిదుమూరు, చట్టి, పాఠశాలలను సందర్శించారు. అక్కడ పోలింగ్ స్టేషన్ లను వసతులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనమును పరిశీలించారు. వంటవారికి తగు సూచనలు చేశారు. తదుపరి తరగతి గదులను, విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. సంతృప్తి ని ప్రకటిస్తు ఇంకను విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తి కలగాలని ఆకాంక్షించారు. కలెక్టర్ వెంట ఐటీడీఏ పీవో కావూరి చైతన్య, తాసిల్దార్ ఎండి నాజీముల్లాషా, ఎండిఓ చిట్టి తోటి రవిబాబు, ఎంఈఓ లక్ష్మీనారాయణ తదితరులు పర్యటించారు.

## అనుమానాస్పదంగా వివాహిత మృతి



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరు మండలం మద్దూరు గ్రామంలో వివాహిత సంధ్ర లావణ్య (32) అనే మహిళమంగళవారం అనుమానాస్పదస్థితిలో మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల అందించిన వివరాల ప్రకారం కుటుంబ కలహాలతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవ లు జరుగుతుండే అన్నారు. ఇదే క్రమంలో మంగళవారం ఉదయం ఇరువురి మధ్య డబ్బులు లావాదేవీల విషయంలో గొడవ జరగగా భర్త సంధ్ర వీరబాబు లావణ్యను గట్టిగా గూబ మీద కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిందన్నారు.వీరబాబు తాపీ పని చేస్తూ జీవనం కొనసాగిస్తుంటారని వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు తెలిపారు. దీనిపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బాలలతో బిక్షాటన చట్టరీత్యా నేరం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** బాలలతో భిక్షాటన చేయిస్తే చట్ట రీత్యా నేరం మరియు జైలు శిక్షతప్పదు బాలలతో భిక్షాటన చేయిస్తే ఆ వ్యక్తికి 5 ఏళ్ళ జైలు శిక్ష, రూ. లక్ష వరకూ జరిమానా విధించే అవకాశం ఉందని కాకినాడ జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి ప్రవీణ హెచ్చరించారు.

కాకినాడ జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ సాధికారిత అధికారిణి ప్రవీణ సూచనలు మేరకు మరియు జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి. హెచ్.వెంకటరావు ఆధ్వర్యంలో జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ శాఖ, విద్యాశాఖ మరియు కార్మిక శాఖ వారు సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా కాకినాడ పట్టణంలో బిక్షాటనలో ఉన్న బాలలను, వీధి బాలలను మరియు బాల కార్మికులను గుర్తించుట కొరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ డ్రైవ్‌లో ముగ్గురు



బిక్షాటన తల్లులతో చేస్తున్న బాలలను మరియు ఒకరు బాల కార్మికులును గుర్తించడం జరిగింది. ఈ డ్రైవ్‌లో గుర్తించిన బాలలను మరియు తల్లులను జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచడం జరిగింది. వారు ఈ యాచకవృత్తిలో ఉన్న తల్లులకు కౌన్సిలింగ్ ఇచ్చి మరల ఇలా పునరావృతం అయితే బాలల న్యాయ చట్టం సెక్షన్ 76(1) ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందని వారు వద్ద నుండి లిఖిత పూర్వకంగా అంగీకార పత్రం తీసుకోవడం జరిగింది. మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ వారు ఆదేశాలమేరకుపిల్లలనువారితల్లులకు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ సాధికారిత అధికారిణి ప్రవీణ మాట్లాడుతూ బాలలతో భిక్షాటన చేయిస్తే చట్ట రీత్యా నేరం మరియు జైలు శిక్ష తప్పదని, బాలలతో భిక్షాటన చేయిస్తే ఆ వ్యక్తికి 5ఏళ్ళ జైలు శిక్ష, రూ. లక్ష వరకూ జరిమానా విధించే అవకాశం ఉందని తెలియపరిచారు. ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి. హెచ్.వెంకటరావు మాట్లాడుతూ ఎవరైనాబాలలచేభిక్షాటనచేయించేందుకు ప్రయత్నించినా, అందుకు ఉపయోగించుకున్నా, బాలబాలికలు భిక్షాటన చేసేందుకు కారకులైనవారిపై బాలల న్యాయ చట్టం-2015,సెక్షన్76(1)ప్రకారం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతు ందన్నారు. ఎక్కడైనాబాలలతో భిక్షాటన చేయిస్తున్నట్లు కనిపిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు సమాచారంఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీవో సి. హెచ్. వెంకటరావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు జంగా సంతోష కుమారి, పోలీస్ సిబ్బంది, సర్వ శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ హరికృష్ణ, అసిస్టెంట్ కార్మిక శాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది కె.శ్రీనివాస్, జె.విజయ, సుధాకర్, దుర్గారాణి, విశూభ, దుర్గా భవాని, చిన్నబాబు, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్లతో స్థలాలపై సంపూర్ణహక్కు

- సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి




కాకినాడ, మేజర్ న్యూస్ : నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు పథకంలో ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ళ స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి అప్పగించడం వల్ల సదరు ఇంటి స్థలంపై లబ్ధిదారులకు సంపూర్ణహక్కు లభిస్తుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. ఇళ్ళ స్థల లబ్ధిదారులకు మంగళవారం కాకినాడ అంబేద్కర్ గ్లోబ్ సెంటర్, సంజయ్‌నగర్ సచివాలయం, ఏటిమొగ ప్రాంతాల్లో ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాలను ఎమ్మెల్యే ద్వారంపూడి పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ కర్రీ పద్మశ్రీ, అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, కార్యదర్శి ఎం.ఏసుబాబు, మాజీ మేయర్ , వైఎస్ఆర్‌సీపీ నగరాధ్యక్షురాలు సుంకర శివప్రసన్న తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటికలను సాకారం చేయడంతోపాటు ఇచ్చిన స్థలాలపై పూర్తి హక్కు కల్పించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. వాస్తవానికి ఇళ్ళ పట్టాల్లో ఇళ్లు నిర్మించుకుని అనుభవించే హక్కు తప్ప బదిలీ చేసుకునే అవకాశం ఉండేదికాదన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం వల్ల ఆస్తిపై మహిళలకు సంపూర్ణ హక్కు లభించి సమాజంలో గౌరవం కూడా లభిస్తుందన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా స్థలాన్ని వచ్చిన కుటుంబ సభ్యులకు బదలాయించుకునే వెసులుబాటు కూడా ఉంటుందన్నారు. మహిళల పక్షపాతిగా ముఖ్యమంత్రి ఇటువంటివి ఎన్నో ప్రజోపయోగకార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్త కార్యదర్శి ఎం.ఏసుబాబు మాట్లాడుతూ 7,8,13, డివిజన్లకు సంబంధించి 2,058 మందికి, 10,11 డివిజన్లకు సంబంధించి 2960 మందికి, 14,15,16,17,19 డివిజన్లకు సంబంధించి 3,028 మందికి రిజిస్ట్రేషన్ పత్రాలు అందిస్తున్నామన్నారు. సమావేశంలో లారీ యజమానుల సంఘ అధ్యక్షుడు ఎన్ఎస్ రాజు, సిటీ మిషన్ మేనేజర్ దేగల వెంకటరాజు, డివిజన్ ప్రత్యేకాధికారి ఎంవీ రామశాస్త్రి, పలువురు మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ ఎలైట్ అధ్యక్షునిగా ఎమ్మెస్సార్




**కాకినాడ, మేజర్ న్యూస్ :** లయన్స్ ఎలైట్ క్లబ్ అధ్యక్షునిగా మైలవరపు సత్యనారాయణ (ఎమ్మెస్సార్) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు క్లబ్ వ్యవస్థాపకులు, పిడిజి ముంజులూరి విశ్వేశ్వరరావు ప్రకటించారు. స్థానిక టౌన్‌హాల్ సమావేశ మందిరంలో లయన్స్ ఎలైట్ క్లబ్ ప్రత్యేక సమావేశం జరిగింది. 2024-25 సంవత్సరానికి క్లబ్ అధ్యక్షునిగా ఎమ్మెస్సార్, కార్యదర్శిగా కె.శివప్రసాద్, కోశాధికారిగా టి.సత్యనారాయణలు ఎన్నికయ్యారని తెలిపారు. నూతనంగా ఎన్నికైన ఎమ్మెస్సార్ మాట్లాడుతూ క్లబ్ యొక్క ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ లయన్స్ డిస్ట్రిక్ట్‌లో క్లబ్ గౌరవాన్ని మరింతగా పెంచుతామన్నారు. స్థానిక బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్‌కు తన నేత్రాలను డొనేషన్ చేసేందుకు అంగీకారాన్ని తెలిపారు. కార్యదర్శిగా ఎన్నికైన శివప్రసాద్ మాట్లాడుతూ లయన్ డిస్ట్రిక్ట్‌లోనే ఎలైట్ క్లబ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని, అందుకు ముంజులూరి వారి సహాయ సహకారాలే ప్రధాన కారణమన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో విద్య, వైద్య, క్రీడా కార్యక్రమాలతో పాటు పాఠశాలల్లో సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తామని తెలిపారు. ముంజులూరి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ లయన్స్ ఎలైట్ క్లబ్ 2024-25 అధ్యక్షునిగా ఎమ్మెస్సార్, 2025-26కు ప్రెసిడెంట్ ఎలెక్ట్‌గా మంగరాజు ఎన్నికైనట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన టీమ్ సభ్యులను పుష్పగుచ్ఛాలతో లయన్స్ గవర్నర్ వి.సూర్యనారాయణ మరియు పిడిజి డా॥ బాదం బాలకృష్ణ, రెడ్‌క్రాస్ జిల్లా చైర్‌పర్సన్ వై.డి.రామారావులు అభినందించారు. క్లబ్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి బి.వి.కిషోర్‌కుమార్, కోశాధికారి పి.వి.రంగారావు, మండలిక వెంకటశాస్త్రి, కె.సూర్యనారాయణ, రంగాభట్ల శ్రీనివాస్, సాగర్, సాయి, చేయూత రవితో పాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు. అంతకు ముందు ఎమ్మెస్సార్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెస్సార్‌ను ఘనంగా సత్కరించారు.

# ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకోవాలంటూ పోలీస్ కవాతు



సామర్లకోట, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సూచనలతో త్వరలో జరగనున్న శాసన సభ ఎన్నికల్లో ప్రజలు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని నినదిస్తూపోలీస్ స్పెషల్ ఫోర్స్ బృందం సామర్లకోట పట్టణంలో కవాతు నిర్వహించారు. స్థానిక పెద్దాపురం డిఎస్పీ లతా కుమారి ఆధ్వర్యంలో మంగళవారం సామర్లకోట, పెద్దాపురం పట్టణాల్లో కవాతు చేపట్టారు. సామర్లకోట లో స్టేషన్ సెంటర్ నుంచి పెద్దాపురం, పిఠాపురం ప్రధాన రహదారుల వెంబడి, పెద్దాపురంలో మెయిన్ రోడ్డు, మార్కెట్ రోడ్ల వెంబడి కవాతు నిర్వహించారు. రైఫిళ్లను చేతపట్టి ర్యాలీగా ఈ కవాతు నిర్వహిస్తూ ఓటర్లకు తోడుగా మేమున్నాం... మీ ఓటు మీరే స్వేచ్ఛగా వేయండి అని భరోసా నిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఎన్నికల విధుల కోసం విచ్చేసిన కేంద్ర బలగాలతో ప్రజల్లో అవగాహన పెంచుతూ ప్రజలకు ప్రశాంత వాతావరణంలో వారి ఓటు హక్కును వినియోగించుకునేలా ఆత్మ స్థైర్యాన్ని నింపేందుకు ఈ కవాతు నిర్వహించినట్టు డి ఎస్పీ చెప్పారు. కార్యక్రమం లో ఇంకా సి ఐ సురేష్, ఎస్ ఐ మూర్తి, లా అండ్ ఆర్డర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల ముందు యాత్రలెందుకు..? -సి.పి.ఎం.పార్టీ



వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : 2019 అసెంబ్లీ ఎన్నికల ముందు ఇలానే పాదయాత్రల పేరుతో అమలు కాని హామీలు ప్రజలకు ఇచ్చి ఓట్లు వేయించుకొని గెలిచి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసారని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆరోపించింది. నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఆనాడు ముంపు ప్రాంత నిర్వాసితులకు ఇచ్చినటువంటి మరియు ఈ ప్రాంతంలో ఉన్నటువంటి అనేక సమస్యలపై ప్రజలకు సమాధానం చెప్పాలని సి.పి.ఎం, పార్టీ డిమాండ్ చేసింది. మంగళవారం మండల కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూనెం సత్యనారాయణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం పోలవరం భూ నష్టపరిహారం కింద ఎకరాకు లక్ష పదిహేను వేల రూపాయలు ఇచ్చిన వాటికి మూడున్నర లక్షల రూపాయలు అదనంగా ఇస్తామనిచెప్పి హామీ ఇచ్చారు. ఆర్&ఆర్ ప్యాకేజీ ఒక్క కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇస్తామని అన్నారు .కానీ పార్టీ 41.15 కాంటూరులో 19 గ్రామాల నిర్వాసితులకు గత సంవత్సరం ఇచ్చినటువంటి పరిహారంలో ఆరు లక్షలఎనభై ఆరువేలరూపాయలు గిరిజనులకు,ఆరులక్షల ముప్పై ఆరువేల రూపాయలు గిరిజనేతరులకు ఇచ్చారు. మరి పది లక్షలు ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు.పునరావాస కాలనీలు నేటి వరకు పూర్తి కాకుండా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న మాదిరిగా ఉన్నాయి.పూర్తి రోడ్డు సౌకర్యాలు గాని పూర్తి భవన నిర్మాణాలు కానీ జరగలేదు. ఇంకెప్పుడు పూర్తి చేస్తారని,నిర్వాసితులకు,ఎప్పుడు ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ముంపు జాబితాలో మొదటి ప్రాధాన్యత పేరుతో కలిపినటువంటి వి.ఆర్.పురం. వడ్డిగూడెం,రాజుపేట కాలనీ, గ్రామాల నిర్వాసిత ప్రజల పరిస్థితి ఏంటి ?వారికి ఎప్పటికీ ప్యాకేజీ ఇస్తారు?అలానే వరరామచంద్రాపురం, బీ.సీ, కాలనీ, నిర్వాసితుల పరిస్థితి ఏంటి? ఆయన ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ గిడ్డంగుల పేరుతో అసంపూర్తి నిర్మాణాలు చేసినటువంటి మండల వ్యాప్తంగా ఉన్నటువంటి భవనాలు పరిస్థితి ఏంటని, సచివాలయాల నిర్మాణాల పేరుతో బేస్మెంట్ వరకు నిర్మించి వదిలివేసిన చిన్నమట్ట పల్లి,పెద్దమట్టపల్లి,సచివాలయ భవనాల పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.పాఠశాలలో ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయులు నియమకాలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు. వడ్లాది రమేష్, సొడే.మల్లయ్య, గుండిపూడి లక్ష్మణ్, శీరపు.తాతబాబు,నల్లారపు.ప్రకాష్ పాల్గొన్నారు.

## రౌతులపూడిలో ఉపాధి హామీ సిబ్బంది నిరసన



**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** రౌతులపూడి స్థానిక ఉపాధి కార్యాలయం వద్ద ఉపాది హామీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలంటూ నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలంటూ చేస్తున్న విన్నపములను,నిరసన జ్వాలలను ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.రౌతులపూడి టిఏ ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది నల్ల బ్యాడ్జీల ధరించి విధులకు హాజరయ్యారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న, కష్టానికి తగ్గిన వేతనాలు లేక ఉపాధి కూలిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్,కంప్యూటర్ ఆపరేటర్స్ సిబ్బంది సరియైన వేతనం లేక కుటుంబ పోషణ భారం అవుతుందని వాపోయారు.పని ఒత్తిడి ఎక్కువవుతుంది సమస్యలను పరిష్కరించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు ఉద్యోగులకు పి.ఆర్.సితో పాటు పొరుగు సేవలు ఉద్యోగులకు ఎస్ టి యు స్థాయి పెంచాలన్నారు.ఉపాధిలో పని చేస్తున్నా, కుటుంబాలు ఆర్థిక సమస్యల ఒడిలో చిక్కుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారి హెచ్చరించారు.

### మే నెలలో క్రైస్తవ యువకుల జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** రానున్న మే నెల లో కాకినాడ జిల్లా లోని 21 మండలాలకు చెందిన క్రైస్తవ యువకులకు కాకినాడ మెక్లారిన్ హైస్కూల్ గ్రౌండ్స్ నందు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఎ.ఐ.సి.సి పెద్దాపురం రిజియన్ కార్యవర్గం సభ్యులు పేర్కొన్నారు.మంగళవారం సామర్లకోట శాంతి బాప్టిస్టు చర్చిలో నిర్వహించిన కాకినాడ జిల్లా మరియు పెద్దాపురం రిజియన్ ఎ.ఐ.సి.సి ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహించగా జిల్లా అధ్యక్షులు రిక్కిగూటం రెవ ఎమ్ స్టీపేన్ అనంద్,మిస్పా విజయ కుమార్ పాల్గొన్నారు.ఈసందర్భంగా జిల్లా స్థాయిలో క్రైస్తవ యువకుల కొరకు ప్రత్యేకంగా క్రికెట్ టోర్నమెంట్‌ని నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దాపుర రిజియన్ ఎఐసిసి అధ్యక్షులు రెవ వి.జాన్,ఉపాధ్యక్షులు ఆర్ లాజరస్, రెవ ఎ చంటి, రెవ.ఎమ్ ఎ జెమ్స్,బిషప్ డా. టి బ్లెస్సింగ్, రెవ.ఎమ్.ఎస్.గిద్యోను, రెవ.ఎమ్.రాజేష్ రెవ.కే.జయ బాబు, డి.జీ.సుదిర్ మరియు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహకులు ప్రవిణ్ భెన్ని,తదితరులు పాల్గొన్నారు.

### ఎన్‌సిసి అకాడమీతో కిట్స్ మహిళా ఫార్మసి కళాశాల ఉపాధి

- నైపుణ్య శిక్షణా అవగాహన ఒప్పందం



**పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్:** పెద్దాపురం మండలం పరిధిలో ఉన్న దివిలి-తిరుపతి గ్రామ పరిధిలో గల కిట్స్ మహిళా ఫార్మసి కళాశాల మరియు సిఎస్‌సి అకాడమీ (విశాఖపట్టణం) పరస్పర ఉపాధి నైపుణ్య శిక్షణా అవగాహన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎస్‌సి అకాడమీ సలహాదారులు వై.రామ్మోహనరావుతో ప్రిన్సిపాల్ డా.గుడిపాటి మధు అవగాహన పత్రాలను మార్చుకోవడం జరిగింది. ఉపాధి నైపుణ్య శిక్షణ ద్వారా వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక మేధ,ఎన్ఐఇఎల్ఐటి ద్వారా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు 3డి ప్రింటింగ్, రోబోటిక్ ప్రాసెసింగ్, మరియు వాద్వాని ఫౌండేషన్ ద్వారా 21వ శతాబ్దపు ఉపాధి నైపుణ్యాలను, పారిశ్రామిక వ్యవస్థాపకత శిక్షణా (ఎంటర్‌ప్రైన్యూర్‌షిప్) అందిస్తామని కన్సల్టెంట్ వై.రామ్మోహనరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.గుడిపాటి మధు, రీసెర్చ్ మరియు డెవలప్‌మెంట్ సీనియర్ అడ్వైజర్ డా.మురళీకృష్ణ, కిట్స్ కళాశాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జెన్నిబాబు, ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

### నవరత్నాల ఇంటి దస్తావేజులను పంపిణీ చేసిన దవులూరి



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో మంగళవారం నవరత్నాలలో ఇంటి స్థలాలు పొందిన లబ్ధిదారులకు ఇంటి దస్తావేజులు పంపిణి కార్యక్రమం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్‌ల అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని, దానిలో భాగంగానే అర్హులైన మహిళలకు ఇంటి స్థలంతో పాటు ఇంటిని నిర్మించి, దానికి సంబంధించి రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేసిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కిందని ఆయన పేర్కొన్నారు. అలాగే రాబోయే ఎన్నికలలో మహిళలు, ప్రజలు సిఎం జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని ఆయన కోరారు. వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డితో పాటు స్థానిక నాయకులు దవులూరి దొరబాబును ఎమ్మెల్యేగా గెలిపించుకుని, మన నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం లబ్ధిదారులకు దొరబాబు చేతుల మీదుగా ఇంటి దస్తావేజులను పంపిణి చేశారు.దస్తావేజుల పంపిణి కార్యక్రమం శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థాన కళ్యాణ మండపం నందు, అంబేద్కర్ భవన్ నందు, దేవాంగ సేవా సంఘ సత్రం నందు, శ్రీ ముప్పన సోమరాజు వీర్రాజు కళ్యాణమండపం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఆచంట రవికిరణ్, వి.సాయి వెంకట పద్మశ్రీ, డేవిడ్‌రాజు, వెంకటరమణ, శివకోటి చిన అప్పారావు, దేవి, గంగాధరరావు, పి.ఎన్.రత్నం, వై.మహేశ్వరి, నాగమణి, ప్రసాద్, ఎన్.శ్రీలత, జగదీష్, పట్టణంలోని సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### రాజమండ్రి రూరల్ నియోజక వర్గంలో పోలీస్ కవాతు

- కవాతులో కదం కలిపిన జేసి, రూరల్ ఆర్వో తేజ్ భరత్
- సైనిక దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా చిన్నారి



**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** కేంద్ర సాయుధ దళాలు మరియు స్థానిక పోలీసు వారిచే రాజమండ్రీ అసెంబ్లీ నియోజక వర్గంలో ఫ్లాగ్ మార్చ్ ఫాస్ట్ నిర్వహించటం జరిగిందని రూరల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి ఎన్. తేజ్ భరత్ తెలిపారు.మంగళవారం సాయంత్రం ధవళేశ్వరం ఐవో సీఎల్ కాలనీ వద్ద నుండి ప్రారంభమై ధవళేశ్వరంలో కవాతు ప్రదర్శన నిర్వహించడం జరిగింది. జెండా ఊపి కవాతు ప్రదర్శన ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ , ఈ కవాతు ప్రదర్శన ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతోందనీ అన్నారు. భద్రత పరంగా ఎన్నికల కమిషన్ తీసుకుంటున్న చర్యల నేపథ్యంలో కేంద్ర బలగాలు రావడం జిల్లాకి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎమ్..అంబికా ప్రసాద్, 400 మంది కేంద్ర సి ఆర్ పి ఎఫ్ జవాన్లు, రాష్ట్ర పోలీసు బృంద సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బంది సేవలు ఎనలేనివి

- ఎస్ఇ టి.ఎస్.ఎన్.మూర్తి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ సంస్థ సెంట్రల్ ఎలక్ట్రిసిటి ఆధారిటీ మార్గదర్శకాల ప్రకారం లైన్‌మెన్ దివస్ కార్యక్రమం పెద్దాపురం డివిజన్ స్థానిక సామర్లకోట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.వి.ఎన్.డి.ఎస్.ప్రభాకర్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్ఇ టి.సత్యనారాయణమూర్తి, ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ వినియోగదారులకు నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను అందజేయడంలో క్షేత్రస్థాయి సిబ్బంది సేవలు, నిబద్ధతను కొనియాడారు. అనంతరం సిబ్బంది పాటించవలసిన భద్రతా చర్యలను ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన లైన్‌మెన్ ఎ.రాంబాబు (వేట్లపాలెం), జె.ఎల్.ఎం. పి.నరేంద్ర (గ్రేడ్-3 చెందుర్తి) ఎస్.ఇ. సత్యనారాయణమూర్తి చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎడిఇలు రాంబాబు, కిరణ్, ఏఇలు పి.సుబ్బారావు, కృష్ణ, రమేష్, పలువురు విద్యుత్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్




**ఎటపాక, మేజర్ న్యూస్ :** 141 బిఎన్ సిఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాకలో ఏటపాక పోలీస్ స్టేషన్ పరిధిలోని పాఠశాల/కళాశాల విద్యార్థులు, గ్రామస్థుల మధ్య క్రికెట్ పోటీలు సోమవారం ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ 141 బిఎన్ సిఆర్పిఎఫ్ 2వ కమాండ్ కమల్వీర్ యాదవ్, జవహర్ నవోదయ విద్యాలయ ఏటపాక 02 జట్లు, ఏటపాక జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన 02 జట్లు, నెల్లిపాక, కన్నాయిగూడెం 2 జట్లు టోర్నమెంట్లో పాల్గొన్నారు. ఈ పోటీలు రెండు రోజుల పాటు నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో రితేష్ ఠాకూర్, 141 బిఎన్, సిఆర్పిఎఫ్ కమాండెంట్, జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ లక్ష్మీరాజ్యం, అధికారులు, 141 బిఎన్ సిఆర్పిఎఫ్ పురుషులు మరియు పాఠశాల/కళాశాల విద్యార్థులు నెల్లిపాక, కన్నాయిగూడెం సమక్షంలో టోర్నమెంట్ జరిగాయి. ఈ మ్యాచ్‌లలో నెలిపాక జట్టు గెలుపొందింది, కమాండెంట్- 141 బిఎన్ జట్ల విజేత, రన్నర్లకు ట్రోఫీలు, బహుమతులు, క్రికెట్ కిట్లు సర్టిఫికేట్లను పంపిణీ చేశారు.జట్టు సభ్యులందరితో సంభాషించారు.

## ఈనెల 10న గురుకులాలో ప్రవేశ పరీక్ష

అల్లవరం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల/ కళాశాలలో ఐదవ తరగతి మరియు ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు ఈనెల 10వ తారీఖున అనగా ఆదివారం పరీక్ష నిర్వహించుచున్నారు. ఐదవ తరగతిలో ప్రవేశమునకు ఉదయం 9:30 నుండి 12.30 వరకు అలానే ఇంటర్మీడియట్‌లో ప్రవేశమునకు మధ్యాహ్నం 2.00 నుండి 4.30 వరకు పరీక్ష నిర్వహిస్తామని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల, కోడి ప్రిన్సిపాల్ ఎన్. శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులు తమ హాల్ టికెట్ కొరకు http:apbragcet apcfss వెబ్‌సైట్ నందు డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు.
వివరాలకు 9704550038, 8501004035, 8374026639 నంబర్లకు సంప్రదించవలసిందిగా కోరారు.

## ప్రభుత్వ కలప అడితిలో రెండవ రోజుకు చేరిన నిరాహార దీక్ష



చింతూరు, మేజర్ న్యూస్ : చింతూరు మండలం ఎర్రంపేట లోని ప్రభుత్వ కలప అడితి ఎదురుగా లారీ ఓనర్స్ అసోసియేషన్ నిరాహార దీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి. కలపడిపోలో ఏజెంట్లకు పనిచేస్తున్న అజయ్ కుమార్, రామకృష్ణ, వరప్రసాద్ లు, అటవీ సిబ్బంది డిఆర్ఓ, రేంజర్ అక్రమాలకు పాల్పడుతున్నారని, తమ లారీలకు పని కల్పించడం లేదని, కలప, వెదురు పంపిణీలో అవకతవకలకు పాల్పడుతున్నారని, వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ లారీ యూనియన్ అసోసియేషన్ చేస్తున్న నిరాహార దీక్ష రెండవ రోజుకు చేరింది. వీరు చేస్తున్న నిరాహార దీక్షలకు భద్రాచలం లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాకలపాటి రామారావు, సెక్రెటరీ పరిటాల సత్యనారాయణ, 25 మంది ఓనర్స్, స్థానిక సిపిఎం నాయకులు పల్లపు వెంకట్, తెలుగుదేశం మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, బిజెపి నాయకులు రమణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు అహ్మద్ అలీ తదితరులు సంఘీభావం తెలిపారు.



- రంప మహాశివరాత్రి ఉత్సవాలపై సమావేశం

## భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి



రంపచోడవరం, మేజర్ న్యూస్ : మహాశివరాత్రి సందర్భంగా ఈనెల ఎనిమిదో తేదీ నుండి రంపలో జరగబోయే శివరాత్రి ఉత్సవాల నిర్వహణ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ హాల్లో మంగళవారం వివిధ శాఖల అధికారులు, రంప శివాలయం కమిటీ సభ్యులతో రంప శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్.ప్రశాంత్ కుమార్, అడిషనల్ ఎస్పీ జగదీష్ అడహళ్లి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ రంపచోడవరం మండలం రంప గ్రామంలో వెలసిన శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయంలో ఈనెల ఎనిమిదో తేదీ నుండి 12వ తేదీ వరకు ఐదు రోజులపాటు జరిగే శివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని వివిధ శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. రంప శివాలయంలో కొండమీద ఆలయం, కొండ కింద పురాతన శివాలయాలలో భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ఐదు రోజులు పాటు ప్రత్యేక మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, భక్తులకు త్రాగునీరు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎనిమిదో తేదీ ఉదయం నుండి రంప శివాలయం వరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని గోకవరం ఆర్టీసీ డిఎం ను సబ్ కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ జగదీష్ అడహళ్లి మాట్లాడుతూ ఐదు రోజులపాటు జరిగే శివరాత్రి ఉత్సవాలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అదేవిధంగా మోటార్ సైకిల్ లకు, ఆర్టీసీ బస్సులకు వేరువేరుగా పార్కింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఉత్సవాలలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారులు, సిబ్బంది, కమిటీ సభ్యులు అందుబాటులో ఉండి ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించేందుకు సహకరించాలని ఆయన కోరారు. ముందుగా కొండపై ఉన్న ఆలయం, కొండ కింద ఉన్న శివాలయం వద్ద భక్తులు శివాలయం దర్శనానికి సంబంధించి ఏర్పాట్లును రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్, అడిషనల్ ఎస్పీ జగదీష్ అడహళ్లి, వివిధ శాఖల అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించడం జరిగింది. అదేవిధంగా కొంతమంది దాతలు భక్తులకు భోజనాలు, ప్రసాదాలు ఏర్పాటు చేసే సమయంలో వైద్యాధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఎం అండ్ హెచ్ ఓ జి.ప్రకాశం, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్, ఎంపీడీవో హరికృష్ణ, తాసిల్దార్ సత్యనారాయణ, చలపతిరావు, డిప్యూటీ తాసిల్దార్ బి.రాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ మోహన్ రావు, ఆర్టీసీ డిఎం రమణ, ఆర్&బిఈఈ సతీష్, ఏపీ ఈపీడీసీఎల్ ఎఇ శ్రీనివాసరావు, రంప శివాలయం కమిటీ సభ్యులు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 100శాతం పల్స్ పోలియో పూర్తి

- విద్యాధికారి సుష్మ



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :రాజవొమ్మంగి పీహెచ్ సి పరిధిలో 0-5ఏళ్ల లోపు 1337మంది చిన్నారుల కుపల్స్ పోలియో చుక్కలు వేసి 100శాతం విజయవంతమైనట్లు వైద్యాధికారి సుష్మ తెలిపారు.వైద్యాధికారి నాగార్జున, వైద్య సిబ్బంది వున్నారు.

## జడ్డంగిలో శివరాత్రి వేడుకల ఏర్పాట్లు పరిశీలించిన సీఐ సన్యాసినాయుడు



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : జడ్డంగిలో కొండకోనల నడుమ సెలయేరు చెంతన వెలసిన పురాతన చరిత్ర కల్గిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి ఆలయం వద్ద మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని జరుగు వేడుకలు సందర్భంగా స్థానిక సీఐ సన్యాసినాయుడు మంగళవారం ఆ ప్రాంతాన్ని స్థానిక ఎస్ ఐ రఘునాదరావుతో వెళ్లి పరిశీలించి ఆలయకమిటీ సభ్యులకు తగు సూచనలు చేశారు.సుదీర్ఘ ప్రాంతాలు నుంచి వచ్చినటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని,పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలని,స్నాన ఘట్టాలు దగ్గర మహిళలు కి తగిన ఏర్పాట్లు చేయాలని, క్యూ లైన్లు సక్రమంగా ఏర్పాటు చేయాలని, రోప్ వే దగ్గర భక్తులకి ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సిఐ సన్యాసినాయుడు కమిటీ సభ్యులు కి తెలిపారు.అలానే శివరాత్రి సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేపట్టరాదని, 70మంది పోలీసులతో పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేయటం జరుగుతుందని.మహా శివరాత్రి సందర్భంగా ఎవరైనా భక్తులకి ఇబ్బంది కలిగించినా, మహిళలు పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేయటం జరుగుతుందనిసీఐ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి రామకృష్ణ, కొంగర మురళి కృష్ణ, గణజాల. తాతారావు, సింగిరెడ్డి రవి, కమిటీ సభ్యులు పాలొన్నారు.

## రాష్ట్ర సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం

- ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి



ఆత్రేయపురం,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి చేసి చూపించామని ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు.మంగళవారం అమలాపురం బొబ్బర్లంక రోడ్డు వెలిచేరు నుండి బొబ్బర్లంక వరకు అర్జెంట్ రిపేర్లు చేయుటకు అంచనా విలువ 40 లక్షల రూపాయలు, రాజవరం పొదలాడ రోడ్డు బొబ్బర్లంక నుండి అంకంపాలెం శివారు వరకు అర్జెంట్ రిపేర్లు చేయుటకు అంచనా విలువ 40 లక్షల రూపాయలు, ఊబలంక నుండి ర్యాలీ వెళ్ళు రోడ్డు రిపేర్లు చేయుటకు అంచనా విలువ 10 లక్షల రూపాయలు, ర్యాలీ నుండి బుల్లియరేవు పాటి చెరువు మీదుగా అంకంపాలెం వెళ్ళు రోడ్డు అర్జెంట్ రిపేర్లు చేయుటకు అంచనా విలువ 37 లక్షలు, ఉచ్చిలి నుండి వద్దిపర్రు వెళ్ళు రహదారి అర్జంట్ రిపేర్లు చేయుటకు అంచనా విలువ 10 లక్షల రూపాయలతో పనులు ప్రారంభిం చామని, త్వరితగతిన పనులు పూర్తిచేసి నమ్మి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బోనం సాయిబాబా, మండల పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, మాజీ సర్పంచ్ కొరిప్రోలు వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## రు.21.80 లక్షలతో ఆర్బీకే, రు.20.80 లక్షలతో వై ఎస్ ఆర్ హెల్త్ క్లినిక్ ప్రారంభోత్సవం

- జల జీవన్ పథకం ద్వారా మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకు పైపులైన్ కు సంబంధించి రు.61.80 లక్షలతో శంకుస్థాపన
- రాజవోలు గ్రామంలో రు.60 లక్షలతో నిర్మించనున్న అంతర్గత రహదారులకు శంకుస్థాపన
- రాజమండ్రి రూరల్ మండలం రాజవోలు గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి వేణుగోపాలకృష్ణ



రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : అభివృద్ధి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం రాజమండ్రి రూరల్ మండలం రాజవోలు గ్రామంలో మంత్రి వేణుగోపాలకృష్ణ స్థానిక నాయకులు అధికారులతో కలిసి రు.1.64 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తుందన్నారు. ప్రజారోగ్యమే లక్ష్యంగా ప్రతి గ్రామంలో ఆరోగ్య కేంద్రాలను, వ్యవసాయ సాగులో అత్యంత సాంకేతిక విధానం గ్రామాల్లోని రైతులకు తెలిపేందుకు రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసామని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచినీటి సమస్య తలెత్తకుండా ఇంటింటికీ త్రాగు నీటికి అందించేదుకు జలజీవన్ పథకం ద్వారా త్రాగునీటిని అందించే విధంగా ఓవర్ హెడ్ ట్యాంకు పైపులైన్ నిర్మాణాన్ని చేపట్టామన్నారు. అదేవిధంగా గ్రామంలో అంతర్గత రహదారులను విస్తరిస్తూ అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాజమండ్రి రూరల్ నియోజకవర్గం రాజవోలు గ్రామంలో రు. 21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రాన్ని, రు.20.80 లక్షలతో వై ఎస్ ఆర్ హెల్త్ క్లినిక్ ప్రారంభించుకున్నామన్నారు. రాజవోలు గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య కలపకుండా జల జీవన్ పథకం ద్వారా రు.61.80 లక్షల రూపాయలతో మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకు పైపులైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించామన్నారు. రాజవోలు గ్రామంలో రు.60 లక్షల తో నిర్మించనున్న వివిధ అంతర్గత సీసీ రహదారులు, స్మశాన వాటిక పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించామని మంత్రి పేర్కొన్నారు. తొలుత బొమ్మూరు టిడ్కో గృహాల సముదాయం వరకు రు. 40 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డు పనులను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ఎస్.ఈ పాండురంగారావు, డీఈ శేషగిరిరావు, ఎంపీడీవో డి శ్రీనివాసరావు, ఏ ఈ సంపత్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ నక్కా రాజబాబు, మాజీ ఎంపీటీసీ నక్కా శ్యాంబాబు, సొసైటీ చైర్మన్ గిరిజాల రామకృష్ణ, స్థానిక నాయకులు వెయ్యల రాజేష్, నక్కా రాజేంద్ర, బూసి కృష్ణ, జుత్తుక వసంతు, సింహాద్రి రామలక్ష్మి పేట రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## వై.ఎస్.ఆర్ వాహన యాత్రకు అద్భుత స్పందన



వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : వై.ఎస్.ఆర్.వాహన యాత్రకు అద్భుతమైన రెస్పాన్స్, రంప చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు, వై.ఎస్.ఆర్ వాహాన యాత్రలో భాగంగా వరరామ చంద్రాపురం, మండలంలో, బుధ వారం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మండల కేంద్రంలో ఎక్కడ చూసినా ! జై జగన్, జై ఆనంతబాబు, జై ధనలక్ష్మి అంటూ భారీగా వై.సి.పి.జెండాలతో అలంకరించారు. ఎక్కడ చూసినా కార్యకర్తలు వినూత్న రీతిలో భారీగా స్వాగతానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు15 కిలోమీటర్ల సాగే ఈ వై.ఎస్.ఆర్,వాహాన యాత్రకు భారీ ఎత్తున శ్రీకారంచుట్టారు. యువతలో ఎమ్మెల్సీ ఆనంతబాబుకు, ఉన్న ఆదరణ ముములుగా లేదు.ఏజెన్సీలో అందులోనూ విలీన మండలాల్లో విపరీతమైన అభిమానం ఏర్పాటు చేసుకున్నారు. ఏజెన్సీలో ఏకష్టం వచ్చినా! అండగా నిలిచిన సహాయ సహకారాలు అందించడం,అది ఆయనకు నియోజకవర్గ వ్యాప్తంగా అదనపు బలం,ఏదిఏమైనా !ఎక్కడచూసినాప్రజలు తండోపతండాలు గా ఈ వై.ఎస్.ఆర్.వాహానయాత్రలో పాల్గొనేందుకు ఉత్సాహంగా ఉన్నారు.

## రు.52 లక్షలతో జక్కంపూడి రామ్మోహన్రావు మల్టీపర్పస్ సెంటర్ ఆధునికరణ

- పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలను వారి ఇంటి వద్దకే అందించాం
- మంత్రి వేణుగోపాల కృష్ణ



కడియం,మేజర్న్యూస్ : పేదవాని ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన అందరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని అందిస్తూ వారి ఎదుగుదలకు తోడ్పాటునిస్తున్నారని జిల్లా ఇన్చార్జిమంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమ సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ అన్నారు. మంగళవారం కడియం మండలం కడియం సావరం గ్రామంలో రు.52 లక్షల రూపాయలతో జక్కంపూడి రామ్మోహన రావు మల్టీపర్పస్ సెంటర్ ను ఆధునికరించిన సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ.. జక్కంపూడి విజయలక్ష్మి స్థానిక నాయకులు అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని వారి ఇంటి వద్ద అందిస్తున్నారు. రాష్ట్రంలో అర్హులైన లబ్ధిదారులకు రు.2 లక్షల 53 వేల కోట్ల రూపాయలు నేరుగా డిబిటి ద్వారా వారు బ్యాంకు ఖాతాలకే జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా రు.1 లక్షా 85 వేల కోట్ల రూపాయలు బీసీ సంక్షేమ శాఖ ద్వారా అందించడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అమ్మ ఒడి,ఆసరా, చేయూత, చేదోడు, నేతన్న నేస్తం, ఈసీ నేస్తం, విద్యా కానుక, విద్యా దీవన, వసతి దీవెన, ఇళ్ల స్థల పట్టాలనువంటి పథకాలు ద్వారా ప్రభుత్వం పెద్ద ఎత్తున లబ్ధిదారుకు అందజేసిందన్నారు.

ఈ కార్యక్రమంలో జక్కంపూడి విజయలక్ష్మి,రాష్ట్ర గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, జేగురుపాడు సర్పంచ్ స్టాలిన్, జే సి ఎస్ కన్వీనర్ ఆడాల విష్ణు చక్రవర్తి, రాష్ట్ర దేవాంగ శాఖ డైరెక్టర్ దొంతం శెట్టి వీరభద్రయ్య, మాజీ సర్పంచ్ సాపిరెడ్డి సూరిబాబు, ఎంపీటీసీ సాపిరెడ్డి దుర్గా కామేష్, కడియపులంక సొసైటీ ప్రెసిడెంట్ తిరుమల శెట్టి శ్రీనివాస్, రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గం వైయస్సార్సీపి కోఆర్డినేటర్ గూడూరి శ్రీనివాస్, ఎ ఈ త్రిమూర్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాహన యాత్రతో ప్రజల్లోకి వై.సి.పి.మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు



వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : వై.ఎస్.ఆర్ వాహన యాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్తామని, ఈ వాహన యాత్ర కార్యక్రమాలుకోసం, ఎక్కడికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, వై.సి.పి .మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, ఆశా భావం వ్యక్తం చేశారు. మంగళవారం ,వడ్డిగూడెం, ధర్మాతాళ్లగూడెం, పెద్దమట్టపల్లి,కుందులూరు, తదితం గ్రామాల్లోపర్యటించి, వై.ఎస్.ఆర్.వాహాన యాత్ర విజయవంతం చేయాలని కోరామని ఆయన వివరించారు. ఎక్కడికక్కడ కార్యకర్తలు,పార్టీ నాయకులు,పనిచేస్తున్నారని భారీగా జనం(ప్రజలు)వస్తారని ఆయన వివరించారు. వరరామ చంద్రా పురం, జనసంద్రంగా మారాలని,ఈవిధంగా ఎమ్మెల్సీ ఆనంత బాబు,ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి,భారీగా స్వాగతం పలుకుతూ వరరామచంద్రాపురం, అంటే,వై.సి.పి.అడ్డా!అని నిరూపించేందుకు కార్యకర్తలు, నాయకులు బాగా శ్రమించి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ పర్యటన సమావేశంలో జె.సి.ఎస్.మండల ఇంచార్జీ బొడ్డు సత్యనారాయణ, సీనియర్ నాయకులు మామిడి రాజు,రాష్ట్ర నాయకులు ముత్యాల శ్రీనివాసరావు, ఎస్.టి,ఎస్.సి, విజిలెన్స్ &మానిటరింగ్ కమిషన్ సభ్యులు,చిక్కాల బాలకృష్ణ(బాలు) వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు మాచర్ల గంగయ్య,సీనియర్ మండల నాయకులు ముత్యాల గౌతమ్, యూత్ నాయకులు మేడెం నరేశ్,చీమల కాంతారావు,కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## ఈనెల 10వ తేదీన టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ కలయిక

- ఈనెల 9వ తేదీన ప్రత్తిపాడులో జరిగే చంద్రబాబు బహిరంగ సభ వాయిదా
- రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ మార్చి 9వ తేదీన ప్రత్తిపాడులో ఏర్పాటుచేసిన టిడిపి అధినేత చంద్రబాబు బహిరంగ సభ వాయిదా వేయడం జరిగిందని మళ్లీ ఎప్పుడు ఎక్కడ జరిగేది తెలియజేస్తామని అన్నారు. ఈనెల 10వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు జగ్గంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో తెలుగుదేశం జనసేన నాయకులు, కార్యకర్తలు ఆత్మీయ కలయిక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆరోజు టిడిపి జనసేన ఉమ్మడి కార్యాచరణతో జరగబోయే ఎన్నికలకు సంసిద్ధం అవుతామని జ్యోతుల నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల తెలుగు రైతు అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ అడబాల భాస్కర్ రావు, గోకవరం మాజీ ఎంపీపీ డివి సూర్యనారాయణ, నియోజవర్గ టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు బదిరెడ్డి అచ్చన్న దొర, మలిరెడ్డి సిరి, దాసరి సీతారామకృష్ణ, మండపాక అప్పన్న దొర, యల్లమిల్లి సీఎం, బదిరెడ్డి నాగ సూర్య సత్యనారాయణ పాల్గొన్నారు.

## సంక్షేమం అభివృద్ధి జగనన్న ఎజెండా - ఎమ్మెల్యే కన్నబాబు

- బాపన్నదొర కాలని, ఆంజనేయ నగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం



కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : మంగళవారం స్థానిక కాకినాడ రూరల్ మండలం, రమణయ్యపేట గ్రామంలో, బాపన్నదొర కాలనిలో 25.లక్షలు రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామసచివాలయం భవనం , 20 లక్షలు రూపాయలతో అభివృద్ధి పరిచిన పార్కు, ఆంజనేయ నగర్‌లో 5లక్షలు రూపాయలతో అభివృద్ధి పరిచిన పార్కు ప్రారంభోత్సవం కార్యక్రమంలో కాకినాడ రూరల్ నియోజకవర్గం శాసనసభ్యులు, మాజీ మంత్రి, వై.ఎస్.అర్. కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు, కాకినాడ రూరల్ నియోజకవర్గం అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కురసాల సత్యనారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి ఎజెండాగా ముఖ్యమంత్రి జగనన్న పనిచేస్తున్నారని, ఇచ్చిన మాట ప్రకారం కాలనీవాసులకు అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లింగం రవి, మాల కార్పొరేషన్ డైరెక్టర్ గగరిన్, మార్కెట్ డైరెక్టర్ రేఖ అబ్రహం రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దవులూరి రమణ, ఏఈ వాసుదేవరావు, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు గంజా సత్తిబాబు, నాయకులు నూకల కొండలరావు, పెద్దింటి లక్ష్మణరావు, ధర్మారావు, కర్రి చక్రధర్, సత్తి చిన్నారి, బాపన్నదొర కాలనీ అసోసియేషన్ సభ్యులు కట్ట జగన్మోహన్ కిషోర్, దుర్గారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు ఇచ్చిన హామీలు ఒకటైనా నెరవేర్చరా..?



వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : పోలవరం ముంపు నిర్వాసితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చరాని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, జడ్పీ.పి.టి.సి.వాళ్ళ రంగారెడ్డి, ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మంగళవారం అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు,జడ్పీ.టి.సి. వాళ్ళ రంగారెడ్డి, మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు,ముంపు నిర్వాసితులకు అన్యాయం చేశారని వారు ఆరోపించారు.లక్షాపదిహేనువేల రూపాయలు ఇచ్చిన భూములకు,5 లక్షల ఇస్తానన్నారు.ఎందుకు ఇవ్వలేదని వారు ప్రశ్నించారు.ప్యాకేజీ డబ్బులు ఎప్పుడు ఇస్తారో తెలపాలని డిమాండ్ చేశారు.పోడు భూములకు,ఇచ్చినపట్టాలను ఎందుకు వెనక్కి తీసుకున్నారో తెలియజేయాలని,వారు ఈసం దర్భంగా కోరారు.అభివృద్ధిపనులు నిర్వహించడంలో వై.సి.పి.ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,వారు అన్నారు. జీ.ఓ.నెంబర్ 3 పై రివ్యూ పిటిషన్ ఎందుకు ఈ ప్రభుత్వం పెట్టించ లేదని,వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి బురక కన్నా రావు, ఐ.టి.డి.పి,కన్వీనర్ ముత్యాల సిద్దు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి బొర్రా నరేష్ కుమార్,నియోజక వర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరక సూర్య ప్రకాష్ రావు, యూనిట్ ఇన్చార్జి ముత్యాల చంద్రశేఖర్, యూనిట్ ఇన్చార్జి కారం శిరమయ్య, బూత్ ఇన్చార్జి ముత్యాల పోసిబాబు, బూత్ ఇన్చార్జి తెల్లం అప్పారావు పాల్గొన్నారు.

## గుండెకు స్టంట్‌లు వేయించుకున్న కుందులను పరామర్శించిన టీడీపీ, జనసేన నాయకులు



పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం తీపర్రు గ్రామానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు కుందుల వీర వెంకట సత్యనారాయణ ఇటీవలే గుండెకు స్టంట్‌లు వేయించుకుని తీపర్రు లోని ఆయన స్వగృహానికి వచ్చినందున మార్చి 5వ తేదీ మంగళవారం పెరవలి మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన టిడిపి జనసేన నాయకులు ఆయనను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు .

కుందులను పరామర్శించిన వారిలో శాలివాహన కుమ్మర సంఘం జిల్లా ప్రెసిడెంట్ పసలపూడి భద్రయ్య అనపర్తి వెంకట నారాయణ జయ సమిశ్రగూడెం ప్రెసిడెంట్ గజ్జరపు శ్రీనివాస్ గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ మద్దుకూరి శ్రీనివాసరావు దేవిశ్రీ ఫుడ్స్ ఎండి గూడపాటి వెంకట్రావు వీరమల్ల బాలాజీ ఉండ్రాజవరం మండలం .కానూరు ఎంపీటీసీ సీతయ్య నాయుడు సవరం ఎంపిటిసి కరుణాకర్ సావరం సర్పంచ్ నార్ని రామకృష్ణ తాటిపర్రు నిమ్మల సాంబమూరి _జనసేన తీపర్రు గ్రామ ప్రెసిడెంట్ ప్రత్తిపాటి ప్రసాద్ జిల్లా కార్యదర్శి తులా చిన్న బాబు కాకర్ల నాని ఆకుల నాగేశ్వరరావు తదితరులు కుందుల వీర వెంకట సత్యనారాయణ తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా కుందుల మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ త్వరలో తాను కార్యకర్తలను కలుసుకునేందుకు వస్తానని తన ఆరోగ్యం గురించి వాకబు చేసిన ప్రార్థించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.